ఈనాడు
epaper.eenadu.net

# సంగారెడ్డి వరకు మెట్రో పొడిగించాలి

## మెదక్ ఎంపీ రఘునందన్‌రావు



మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ రఘునందన్‌రావు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కోరారు. సంగారెడ్డి జిల్లాలో వందల పరిశ్రమలు ఉండటం వల్ల కార్మికులు ఎక్కువగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగిస్తే లక్ష పైచిలుకు కార్మికులు, ఉద్యోగులు నేరుగా ప్రయోజనం పొందుతారని చెప్పారు. ఈమేరకు మంగళవారం భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరితో కలిసి హైదరాబాద్‌లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రతిపాదించిన పటాన్‌చెరు వరకు పొడిగింపుపై తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా పనులు ప్రారంభించాలని కోరారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా ఉన్న పటాన్‌చెరు వరకు ప్రయాణం సులభంగా జరుగుతుందని తెలిపారు. వచ్చే దశల్లో సంగారెడ్డి వరకు పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కాసాల సుధాకర్, మాజీ సర్పంచులు నరేందర్‌రెడ్డి, రాజుగౌడ్, కౌన్సిలర్ శంషాబాద్ రాజు, రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

Date : 19/06/2024 EditionName : GREATER HYDERABAD
PageNo :